

పూడికతీత పనుల పూర్తికి ఆదేశం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

భారీ వర్షానికి కొన్ని ప్రాంతాల్లో నీరు నిలిచిపోయినట్టు తెలిసిన కమిషనర్ సోమవారం హుటాహుటిన ఆ ప్రాంతాలను సందర్శించారు. నల్లా ఛానల్, కంబాలచెరువు, హైటెక్ బస్టాండ్, కష్ణా నగర్ ప్రాంతాలను సందర్శించారు. శానిటరీ వర్కర్లను అప్రమత్తం చేసి పలు సూచనలు చేశారు. డ్రైన్ లకు ఎక్కడైనా మైనర్ రిపేర్లు ఉంటే తక్షణమే పనులు చేపట్టాలని ఆదేశించారు. వర్షాకాలం ప్రారంభం కాకుండానే యుద్ధ ప్రాతిపదికన పూడిక తీత పనులు పూర్తి చేయాలని సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. పౌరులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు డ్రైనేజీల పరిస్థితిని తమకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు.

వర్షంతో రైతుల ఆశలు ఆవిరి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి, నల్లజర్ల

జిల్లాలో అకాల వర్షాలు, ఈదురుగాలులు అన్నదాతల ఆశలను ఆవిరి చేశాయి. వరి, మొక్కజొన్న రైతులకు నిరాశను మిగిల్చాయి. నాలుగు రోజులుగా వాతావరణం ఒక్కసారిగా మారిన విషయం విదితమే. జిల్లాలోని పలు మండలాల పరిధిలో ఈదురుగాలులు నానా బీభత్సం సష్టించాయి. సోమవారం తెల్లవారు ఝూము నుంచి జిల్లావ్యాప్తంగా కురిసిన అకాల వర్షాలు రైతులను అతలాకుతలం చేశాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంట సరిగా చేతికివచ్చిన సమయంలో ధాన్యం నీటిపాలు కావడంతో రైతుల్లో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడుతోంది. ఈదురుగాలులకు అకాల వర్షాలకు పంటలు తీవ్రంగా దెబ్బతినడంతో రైతన్నలు నష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతున్నారు. సరిగా పంటలు కోతకు రావడం, ధాన్యం చేతికి అందదండలతో కొనుగోలు కేంద్రాలకు తరలించే లోపే వర్షం ముంచెత్తింది. అకాల వర్షాల కారణంగా కళ్లాలలో, రైస్‌మిల్లుల వద్ద బయట ఉన్న రైతుల ధాన్యం రాశులు నీటి పాలవుతుండడంతో అన్నదాతలు లబోదిబోమంటున్నారు. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టుకునే సౌకర్యాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు.



నల్లజర్లలో ధాన్యం ఒబ్బిడి చేసుకుంటున్న రైతులు

5200 మెట్రిక్ టన్నుల వరకు తడిసిన ధాన్యం

రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌బికెల ద్వారా రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా 336 ఆర్‌బికెలు ఉన్నాయి. ఆర్‌బికెల ద్వారా ప్రభుత్వం కొనుగోలు ప్రారంభించింది. జిల్లావ్యాప్తంగా దాదాపుగా వరి కోతలు పూర్తవడంతో రైతులు పెద్దఎత్తున ధాన్యాన్ని తరలిస్తున్నారు. తేమ శాతం అధికంగా ఉందనే కారణంతో మిల్లర్లు ధాన్యం దింపుకోవడం లేదు. దీంతో రైతులు ధాన్యాన్ని రోడ్ల వెంబడి, కళ్లాల్లో కుప్పలు, కుప్పలుగా ధాన్యం రాశులను రైతులు పోసి ఆర బెట్టిన తర్వాత తరలిస్తున్నారు. ఒక్కసారిగా కురిసిన అకాల వర్షానికి ఈ ధాన్యం తడవడమే కాకుండా కుప్పల మధ్య భారీగా వర్షపునీరు నిలిచిపోయింది. దీంతో ధాన్యం కుప్పలను ఎత్తి వర్షపునీటిని తొలగించేందుకు రైతులు నానా ఇబ్బందులు పడ్డారు. జిల్లాలో అకాల వర్షానికి సుమారు 5200 మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసినట్లు అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. క్షేత్రస్థాయిలో రెట్టింపు సంఖ్యలో ధాన్యం తడిచినట్లు తెలుస్తోంది. సోమవారం మధ్యాహ్నం నుంచి వాతావరణంలో మార్పు రావటంతో తడిచిన ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు రైతులు సమాయత్తం అయ్యారు. మంగళవారం వర్షం కురవనట్లయితే నష్టాల నుంచి గట్టెక్కే పిరస్థితులు ఉన్నాయి.

ఆఫ్‌లైన్ ద్వారా కొనుగోలుకు సమాయత్తం

సోమవారం ఉదయం కురిసిన కుండపోత వర్షం సరాసరిన జిల్లావ్యాప్తంగా 35.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యింది. రాజమహేంద్రవరంలో 33.6 మిల్లీమీటర్లు, కొవ్వూరులో 37.6 మిల్లీమీటర్ల అత్యధిక వర్షపాతం నమోదైంది. మరో 3 రోజుల పాటు వర్షాలు కురవనున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ఆఫ్‌లైన్ ద్వారా ధాన్యం కొనుగోలు పద్ధతిని ప్రారంభించేందుకు అధికారులు సమాయత్తం అయ్యారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వ్యవసాయ, మార్కెటింగ్ అనుబంధ శాఖలు అధికారులు సోమవారం మధ్యాహ్నం సమావేశం అయ్యారు. ప్రభుత్వ అనుమతితో ఆ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు కలెక్టరు తెలిపారు. ఈ విధానంతో ఎక్కడైనా అవకతవకలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి రెండు గంటలకు ధాన్యం కొనుగోలు వివరాలు వెల్లడించాలని క్షేత్రస్థాయి సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. ఇప్పటి వరకూ ఇ క్రాప్ ఆధారంగా రైతులకు రైస్‌మిల్లులకు ఆర్‌బికె సిబ్బంది మ్యాపింగ్ చేస్తున్నారు. అనంతరం అక్కడకు తరలిస్తున్నారు. జిల్లాలో ఇప్పటి వరకూ లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించారు. మొత్తం దిగుబడి 12 లక్షల మెట్రిక్ టన్నులు వస్తుందని అంచనాగా తెలుస్తోంది. అకాల వర్షానికి నల్లజర్ల మండలంలోని అనేకమంది రైతులు చేతికొచ్చిన ధాన్యం, మొక్కజొన్న పంటలు తడిసి ముద్దవటంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నామని వాపోయారు. పంట తడిసిపోవడంతో తక్కువ ధరకు అమ్మాల్సి ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.

వరి కోతలను వాయిదా వేసుకోవాలి

వర్షాల నేపథ్యంలో పంటలు కోయని రైతులు వర్షాలు తగ్గేవరకూ వాయిదా వేసుకోవాలి. జిల్లాలో ప్రస్తుతానికి ఎటువంటి నష్టమూ లేదు. 5200 మెట్రిక్ టన్నుల ధాన్యం తడిచినట్లు అంచనా వేశాము. సోమవారం సాయంత్రం నుంచి వర్షం లేకపోవటంతో కొంత ఊరట లభించింది. ఆరబెట్టుకోవటంతో నష్టంలేదు. 5 శాతం ఉప్పు ద్రావణం పిచికారి చేసి తడిచిన ధాన్యం మొలకెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

- ఎస్.మాధవరావు, వ్యవసాయ శాఖ జెడి,

ధాన్యం మొత్తం తడిసిపోయింది

మూడు ఎకరాల్లో సొంత పొలంతో పాటు 10 ఎకరాలు కౌలుకు తీసుకుని 13 ఎకరాల్లో వరి పంట సాగు చేశాను. 5 ఎకరాల్లో పంట కోయాల్సి ఉంది. అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసి ముద్దయిపోయింది. 2 లక్షలకు పైగా పెట్టుబడి పెట్టి పంట సాగు చేస్తే వర్షం వల్ల వడ్లురాలిపోయి మూడు లక్షల వరకు నష్టం జరిగింది. అకాల వర్షం నిండా ముంచింది. ఆరబెట్టుకునేందుకు సౌకర్యాలు లేవు.

- సిహెచ్.రామకృష్ణ, సీతానగరం

వర్షాలపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలకు రైతులను అప్రమత్తం చెయ్యాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, జెసి ఎన్.తేజ్ భరత్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ ఛాంబర్‌లో అకాల వర్షాలపై అధికారులతో ఆమె అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈరోజు నాటికి కోతలు పూర్తిచేసి, కొనుగోలుకు షెడ్యూలింగ్ ఇచ్చిన ధాన్యం మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ఇప్పటి వరకు సుమారు లక్షా 12 వేల మెట్రిక్ టన్నుల్లో లక్షా మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తయ్యిందని, వాటిని మిల్లులకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రానున్న నాలుగు రోజులు వర్ష సూచన మేరకు కోతలు పూర్తి చేసిన రైతుల నుంచి వారి అంగీకారంతో ఆఫ్ లైన్ ద్వారా కొనుగోళ్లు పూర్తి చేసి, మిల్లులకు తరలించే విధంగా అధికారులు బాధ్యత చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ విషయంలో అవకతవకలు జరిగినట్లు తెలిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షపాతానికి వరి పంటలో తీసుకోవాల్సిన ముఖ్య జాగ్రత్తలు వివరించారు. రైతులు కళ్లాల్లో ఉన్న ధాన్యాన్ని టార్పాలిన్‌తో కప్పుకొని తడవకుండా జాగ్రత చేసుకుని సురక్షిత ప్రదేశానికి తరలించాలన్నారు. మిల్లుకు షెడ్యూల్ ప్రకారం పంపిణీ చేయాలన్నారు. ఇప్పటి వరకు పొలంలో కోయని వరిని వర్షాలు తగ్గేవరకు కోయవద్దని, పొలంలోని నీరు బయటకు పోయే విధంగా రైతులు తగు జాగ్రత తీసుకొవాలన్నారు. ధాన్యం మొలక రాకుండా 5శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారీ చేసి మొలక రాకుండా జాగ్రత్త పడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డిఆర్‌ఒ జి.నరసింహులు, సిపిఒ ప్రకాశరావు, డిఎస్‌ఒ ప్రసాదరావు పాల్గొన్నారు.

స్పందనలో 30 అర్జీలు

ప్రజా సమస్యలు పరిష్కార వేదిక స్పందనలో వచ్చిన అర్జీలను నిర్ణీత కాలవ్యవధిలో నాణ్యతతో కూడిన విధంగా పరిష్కరించాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్పందన కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ మాధవీలత, డిఆర్‌ఒ నరసింహులతో కలసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్పందనలో వచ్చిన ఏ ఒక్క అర్జీ రీ ఓపెన్ కాకుండా పటిష్ఠవంతంగా నాణ్యతతో కూడిన విధంగా పరిష్కరించాలన్నారు. ఈ రోజు స్పందనలో ఆన్ ద్వారా 27 ఆఫ్ లైన్ ద్వారా 3 మొత్తం 30 అర్జీలను ప్రజల నుంచి స్వీకరించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మరింత మెరుగైన విధంగా అర్జీల పరిష్కరించేందుకు జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. స్పందన ద్వారా అయితే అర్జీలను స్వయంగా దరఖాస్తు చేసుకుంటారని, కానీ ఈ జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమంలో అర్జీదారుడు సమస్యను 1902 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయడం ద్వారా నమోదు చేయవచ్చునన్నారు. ప్రజల యొక్క ప్రతి అర్జీని నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో డిఆర్‌ఒ జి.నరసింహులు, వి.స్వామినాయుడు, డిసిహెచ్‌ఒ డాక్టర్ ఎం.సనత్ కుమారి, సిపిఒ కె.ప్రకాష్ రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.మాధవరావు, డిహెచ్‌ఒ వి.రాధాకష్ణ, పశు సంవర్ధక శాఖ అధికారి ఎస్‌జిటి సత్యగోవిందం, డ్వామా పీడీ జిఎస్.రామగోపాల్ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు బీమా బాండ్లు అందజేత

ప్రజాశక్తి-గోపాలపురం

టిడిపి గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి మద్దిపాటి వెంకట్రాజు సౌజన్యంతో సోమవారం 265 మంది ఆటో డ్రైవర్లకు ప్రమాద బీమా పాలసీ బాండ్లను అందజేశారు. చెక్‌పోస్ట్ సెంటర్‌లో ఆటో డ్రైవర్ల యూనియన్, డ్రైవర్లతో కలిసి ఆయన మేడే వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరించారు. అనంతరం మద్దిపాటి వెంకట్రాజు మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో డ్రైవర్లకు ఏదైనా ప్రమాదం సంభవిస్తే కుటుంబానికి బాసటగా ఉండేందుకు చంద్రన్న బీమా ఎంతో ఉపయోగపడేదని అన్నారు. వైఎస్.జగన్ అధికారంలోకి వచ్చాక అనేక పథకాలతో పాటు ప్రమాద బీమా పథకం కూడా నిర్వీర్యం చేశారన్నారు. అధికారం లేకపోయినప్పటికీ డ్రైవర్లకు తన వంతుగా రెండేళ్లకు సంబంధించి ప్రీమియం తన సొంత ఖర్చులతో చెల్లించినట్లు తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహం వద్దకు ర్యాలీగా వెళ్లి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



ఆటో డ్రైవర్లకు బీమా బాండ్లు అందజేసిన మద్దిపాటి వెంకట్రాజు

ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-గోపాలపురం

అకాల వర్షాల నేపథ్యంలో కళ్లాల్లో ఉన్న ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయడానికి అన్ని రకాలుగా సన్నాహాలు చేస్తున్నట్టు మండల ప్రత్యేకాధికారి సత్యదేవ్ తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రైతులు, రైతు భరోసా కేంద్రం సిబ్బంది, వ్యవసాయ సలహా మండలి సభ్యులతో సోమవారం స్థానిక మండల పరిషత్ సమావేశ హాల్లో ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏ కార్యక్రమాలు చేపట్టాలనేది వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కళ్లాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే ఆర్‌బికె సిబ్బందికి ఇవ్వాలని, గోనె సంచులను రైతుల అవసరం మేరకు ఇచ్చి వాటిని దగ్గరలో ఉన్న రైస్ మిల్ పంపించాలని సూచించారు. ఈ తరుణంలో తేమ శాతంగాని, నూక విషయం ఏదైనా రైతులకు అనుమానం ఉన్నట్లయితే రైతు భరోసా కేంద్రంలోని నివత్తి చేసి రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.

అరుణ పతాక రెపరెప..

ప్రజాశక్తి-యంత్రాంగం

రాజమహేంద్రవరం సిపిఎం, సిఐటియు శ్రేణులు నగరంలో వాడవాడలా పతాకాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, సిఐటి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ, సిపిఎం రాజమహేంద్రవరం నగర కార్యదర్శి బి.పవన్ మాట్లాడారు. వెట్టి చాకిరి, బానిసత్వానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం చేసిన పోరాటం నుంచి పుట్టిందే ఎర్రజెండా అన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో సాధించుకున్న కార్మిక హక్కులను కాల రాస్తోందన్నారు. కేంద్ర రాష్ట్ర పాలకుల విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, కర్షకులు, ఇతర ప్రజలతో కలిసి ఐక్య ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. సిపిఎం నాయకులు పి.తులసి, ఎస్-ఎస్.మూర్తి, ఎన్.రాజా, పోలిన వెంకటేశ్వరరావు, ఐ.సుబ్రహ్మణ్యం, బి.పూర్ణిమ రాజు, కె.రామకష్ణ, జి.తాతారావు, ఎం.వెంకటలక్ష్మి, వి.రాంబాబు, టి.శ్రీను, లక్ష్మి, దివ్య, రాజు, టి.స్వేచ్ఛ పాల్గొన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకష్ణ ఎఐటియుసి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ, సభల్లో పాల్గొన్నారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, జిల్లా కార్యదర్శి తాటిపాక మధు, పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముప్పాళ్ల సుబ్బారావు, కె.రాంబాబు, బివి.కొండలరావు, సప్పా రమణ, పెంటి దేముడు, వెంకటరావు, కాళ్ల అప్పలనాయుడు, నల్లా రామారావు, కె.జ్యోతి రాజు ప్రసంగించారు. ఇన్నీసుపేటలో దర్జీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మేడేలో భట్లంకి ప్రకాష్, సిఐటియు జిల్లా కార్యదర్శి బి.పూర్ణిమరాజు, ఎం.శ్రీను, ప్రసాద్, కోటేశ్వరరావు, ట్రెజరర్ మహేష్, దుర్గా ప్రసాద్, బండి శ్రీను, నరసింహారావు, సత్యవతి, అరుణ, మంగాదేవి, రమణమ్మ, ఉదయ్ రాజు, కుమార్, రాము, ప్రసాద్ పాల్గొన్నారు. న్యూడెమోక్రసీ, ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో నిర్వమించిన కార్యక్రమంలో ఎస్.కిరణ్ కుమార్, కె.సూరిబాబు, విజయ, భాను, ధర్మేష్, మావో రెడ్డి, రమణ పాల్గొన్నారు. వైసిపి కేంద్ర కమిటీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి సంహిత కన్వెన్షన్ సెంటర్లో జరిగిన కార్మిక సదస్సులో పాల్గొన్నారు. తొలుత కంబాలచెరువు సెంటర్‌లో జక్కంపూడి రామ్మోహనరావు విగ్రహానికి వైసిపి జిల్లా అద్యక్షుడు, రాజానగరం ఎంఎల్‌ఎ జక్కంపూడి రాజా, రుడా ఛైర్‌పర్సన్ మేడపాటి షర్మిలా రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. నరవ గోపాలకష్ణ, లంక సత్యనారాయణ, బొంత శ్రీహరి, కరుణామయుడు బోసు, కోటయ్య, మేడి త్రిమూర్తులు, వివిధ సంఘాల కార్మికులు పాల్గొన్నారు. రాజమహేంద్రవరం ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయంలో సీఃయర్ నాయకులు టిఎస్.ప్రకాశ్ అరుణపతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిషన్ మేనేజర్ డి.శ్రీనివాస్, సమన్వయకమిటీ కన్వీనర్ ఎన్.పావనమూర్తి, ఐద్వా సీఃయర్ నాయకులు టి.సావిత్ర, ప్రజాశక్తి సిబ్బంది పాల్గొన్నారు. **సీతానగరంలో** సిపిఐ (ఎంఎల్) నాయకులు పలివెల వీరబాబు, పలివెల జ్యోతి, సిద్దే నాగరాజు, నందమూరి చిట్టి స్వామి పాల్గొన్నారు. **గోకవరం** ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు పాలేపు నాగేశ్వరరావు, కంబాల మురళి, జి.శివప్రసాద్ పాల్గొన్నారు. **నల్లజర్లలో** సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు శేషారావు, బొంగు వీరభద్రం, రాగోలు శ్రీనివాస్, పెసరగంటి త్రిమూర్తులు, సింగవరపు భాస్కరరావు, శ్రీరామ శ్రీనివాస్, ముద్దన రామలింగేశ్వరరావు, అచ్యుత నాగరాజు, మానూరి పండు, పెనుమాక కృష్ణారావు, పూతి రాంబాబు, భీమాడ శ్రీను, యలమంచిలి సింహాద్రి, పెనుమాక వెంకట్రావు పాల్గొన్నారు. **ధవళేశ్వరం** సర్వరాయ సుగర్స్ లిమిటెడ్, కోకోకోలా కంపెనీ, సదరన్ డ్రగ్స్, యర్రకొండ శివాజీ మెడికల్స్, హార్లిక్స్ ఫ్యాక్టరీ వద్ద మేడే ఘనంగా నిర్వహించారు. పడాల రామకష్ణ, కర్రి రామకష్ణ, ఎస్.దుర్గాప్రసాద్, కె.రంగారావు, సిహెచ్.లక్ష్మణరావు, డి.శేషారావు, క్రిస్టోఫర్, ప్రేమ్ పాల్గొన్నారు. డి.అప్పారావు, వి.పేరయ్య లింగం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రామభద్రం, ఎన్.అప్పారావు, ఆర్.శ్రీనివాస్, యు.శ్రీనివాస్, పి.శ్రీనివాసరాజు, వై.సుందర్రావు, డి.దుర్గారావు, వి.రామకష్ణ, వేమగిరి రామకష్ణ, కర్రి రామకష్ణ, కష్ణ పాల్గొన్నారు. **రాజానగరం**లో న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడేలో సత్తిబాబు, పి.వెంకట్ నాయుడు, పి.వెంకట నాయుడు పాల్గొన్నారు. **గోపాలపురంలో** సిరికొండ వీర్రాజు, మహేష్, కడియం శ్రీనివాస్, వెంకన్న, సత్యనారాయణ, సత్యనారాయణ, కష్ణారావు, సతీష్, సోమేశ్వరరావు, శ్రీను, సుబ్బారావు, నాని, దుర్గారావు, ప్రసాద్ పాల్గొన్నారు. **తాళ్లపూడి** భారీగా వర్షం కురుస్తున్నా కార్మికులంతా రోడ్లపైకి చేరి ఎర్రజెండా పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. వి.నరసింహమూర్తి, యు.కేదారేశ్వరరావు, ఈశ్వర్, ఏసు, మైదాకుల ఆంజనేయులు పాల్గొన్నారు. **కడియంలో** సిఐటియు నాయకులు పి.విద్యాసాగర్, బివివి.శోభన్, టి.సాగర్, జె.శివరామకష్ణ, గుడాల చంద్రరావు, మర్రి శంకర్, కొత్తపల్లి సత్తిబాబు, కిట్టయ్య, దాసరి సూరిబాబు, సలాది రమేష్, భీమరాజు పాల్గొన్నారు. **కొవ్వూరు రూరల్‌లో** సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఎం.సుందర్ బాబు, మైగాపుల నాగేశ్వరరావు, సిద్దిరెడ్డి బాపిరాజు, చిలకా మురళి, సాజిపల్లి పెంటయ్య, కొమ్మన రాముడు, మద్దుకూరి దొరయ్య, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్.మాణిక్యంబ, వి.శ్రీదేవి, నరసమాంబ, బి.భద్రం, మాణిక్ రెడ్డి, హరిబాబు, తిరుమల గణపతి, శివరామకృష్ణ జొన్నల రాంబాబు, మంచిలి వీరబాబు తదితరులు పాల్గొన్నారు. **పెరవలి** ముక్కామలలో పూరెల్ల ధనరాజు, పంపన వెంకటేశ్వరరావు, చొక్కాకుల కిరణ్ రాజు, కంతేటి సుబ్బారావు, వేండ్ర వరప్రసాద్, రెడ్డి రామకష్ణ పాల్గొన్నారు. **దేవరపల్లి** పద్మశ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ వద్ద యూనియన్ నాయకులు జెండా ఆవిష్కరణ చేశారు. వి.దుర్గారావు, షేక్ అబీబుల్లా, పాల్గొన్నారు.



కొవ్వూరులో సిఐటియు ఆధ్వర్యాన..



రాజమహేంద్రవరంలో సిపిఎం ఆధ్వర్యాన..



రాజమహేంద్రవరంలో పేపరు మిల్లు వద్ద..



ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయం వద్ద..

కార్టూ'నిజం'



వెంకటేశ్వరస్వామికి ముత్యాల తలంబ్రాలు

ప్రజాశక్తి-పెరవలి

అన్నవారప్పాడులో జాతీయ రహదారి పక్కన ఉన్న వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం సందర్భంగా వరిగేడుకు చెందిన భువన వెంకట్రరాజు భువనేశ్వరి దంపతులు సోమవారం ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఒ ఎంవివి.శ్రీనివాస్ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



తలంబ్రాలు సమర్పిస్తున్న వెంకట్రాజు దంపతులు

ఆర్‌టిసి సిబ్బందికి చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

ఉన్నత న్యాయస్థానాల ఆదేశాలమేరకు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం సందర్భంగా స్థానిక బస్ స్టాండ్‌లో సోమవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో న్యాయవాదులు, కార్మికులకు సంబంధించిన చట్టాలపై అర్‌టిసి సిబ్బందికి వివరించారు. అనంతరం కార్మికుల సందేహాలను తెలుసుకొని వాటికి పరిష్కార మార్గాలు సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పివిపి.లక్ష్మి, సుధీర్ కుమార్, ఎం.శ్రీవల్లి, డిపో మేనేజర్ వైవిఎస్.కుమార్, పాల్గొన్నారు.

నిత్యావసరాల అందజేత

గోపాలపురం : తల్లిదండ్రులను కోల్పోయిన ముగ్గురు చిన్నారులకు చిట్యాల హైస్కూల్లో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ కౌలూరి సునీత నిత్యావసరాలు, ఆర్థిక సాయం అందజేశారు. వేలచింతలగూడెం గ్రామానికి చెందిన చెరుకుమిల్లి వినయ్, గగన్, బాలు తల్లిదండ్రులు అనారోగ్యంతో మరణించారు. వారు అమ్మమ్మ వద్ద ఉంటున్నారు. ఆమె తనకొచ్చే పింఛన్ డబ్బులతో వారిని పోషిస్తుంది. కౌలూరి సునీత దంపతులు వారికి వస్త్రాలు, బియ్యం, నిత్యావసర సరుకులు, నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి కొయ్య నాగరాజు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రైటప్ : సహాయం అందజేస్తున్న సునీత

లో ఓల్టేజ్ సమస్య పరిష్కారం

కడియం : కొన్ని నెలలగా కడియం ఎస్‌సి కాలనీలో నెలకొన్న లో ఓల్టేజ్ సమస్య పరిష్కారం అయింయది. 40 కెవిఎ ట్రాన్స్ఫార్మర్‌తో లోడ్ అధికమై అక్కడి వినియోగదారులు తరచూ లో ఓల్టేజ్ సమస్య ఎదుర్కొనేవారు. తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడేది. పరిస్థితి గమనించిన కడియం మండల విద్యుత్ శాఖ అధికారి రామారావు అదనంగా మరో 100 కెవిఎ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. దీంతో అక్కడి లోఓల్టేజ్ సమస్యకు తెరపడింది. విద్యుత్ సరఫరా నిరంతరం అందించే దిశగా చర్యలు తీసుకున్నామన్నారు.

శ్మశానాల ఆక్రమణలపై దళితుల ర్యాలీ

ప్రజాశక్తి పెరవలి

మండలంలోని ఉసులుమర్రు, తీపర్రు, ఖండవల్లి, అజ్జరం గ్రామాల్లో దళితులకు శ్మశాన భూమి లేకపోగా కొన్నిచోట్ల ఉన్న శ్మశాన భూములను కబ్జాకు గురవుతున్నాయని బిఎస్‌పి ఆధ్వర్యాన సోమవారం ర్యాలీ చేపట్టారు. తహశీల్దారు టి.రాజేశ్వర్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉసులుమర్రులో దళితులకు శ్మశాన భూమి లేకపోవడంతో గోదావరి వరదల సమయంలో మతదేహాలను ఖననం చేయటానికి ఇబ్బందులు చవి చూస్తున్నామన్నారు. తీపర్రులో శ్మశానం లేక గోదావరి ఏటుగట్టును ఆనుకుని ఖననం చేస్తున్నామన్నారు. వరదల సమయంలో అనేక ఇబ్బందులు పడుతున్నట్టు చెప్పారు. అజ్జరం గ్రామంలో శ్మశాన భూమి లేకపోవడంతో రోడ్డు ప్రక్కన ఉన్న కొద్దిపాటి భూమిలో అంత్యక్రియలు చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. అధికారులు తగిన చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరించాలన్నారు.

కానూరులో తడిసిన ధాన్యం పరిశీలన

ప్రజాశక్తి-పెరవలి

మండలంలోని కానూరు అగ్రహారంలో సోమవారం టిడిపి నిడదవోలు నియోజకవర్గం నాయకులు కుందుల వీర వెంకట సత్యనారాయణ పర్యటించారు. అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ తడిసిన ధాన్యానికి మద్దతు ధరకు ఇవ్వాలని, ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రైస్ మిల్లర్స్ తడిసిన ధాన్యానికి బస్తాకు రూ.300 తగ్గించి ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారని ప్రభుత్వం దష్టి పెట్టి రైతులకు సంచులు సక్రమంగా అందే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరాలకు రూ.20 వేలు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

వ్యాన్ ఢీకొని ఆటో డ్రైవర్ మృతి

ప్రజాశక్తి - జగ్గంపేట

వ్యాన్ ఢీకొనడంతో ఆటో డ్రైవర్ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు జగ్గంపేట ఎస్ఐ విద్యాసాగర్ తెలిపారు. శనివారం అర్ధరాత్రి 12 గంటలు దాటిన సమయంలో జగ్గంపేట మండలం రామవరం జాతీయ రహదారిపై బొప్పాడి సిరామిక్స్ ఫ్యాక్టరీ ఎదురుగా ఎర్రవరం నుంచి జగ్గంపేట వైపు వస్తున్న ఆటోను విశాఖపట్నం నుంచి వస్తున్న ఐషర్ వ్యాన్ డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనాన్ని నడుపుతూ ఆటోని బలంగా ఢీకొట్టడంతో ఆటో పల్టీలు పడి ఆటో డ్రైవర్ గూనపల్లి లక్ష్మీ నారాయణ (27) మృతి చెందాడని జగ్గంపేట ఎస్ఐ తెలిపారు. జగ్గంపేట నెహ్రూ కాలనీకి చెందిన మృతుడు లక్ష్మీ నారాయణ సొంత ఆటోలో ప్రతిరోజు సాయంత్రం కట్టమూరు, కాట్రావుల పల్లి గ్రామాలలోని పాల కేంద్రాల వద్ద నుంచి పాలు సేకరించి ఎర్రవరం లోని హెరిటేజ్ డైరీకి పాలును క్యాన్లు ద్వారా తరలిస్తుంటాడని తెలిపారు. శనివారం రాత్రి పాలను ఎర్రవరంలో అన్లోడ్ చేసి తిరిగి వస్తుండగా రామవరం బొప్పాడి సిరామిక్ ఫ్యాక్టరీ వద్దకు వచ్చేసరికి విశాఖపట్నం వైపు నుంచి వస్తున్న డిసిఎం వ్యాన్ డ్రైవర్ నిర్లక్ష్యంగా ఆటో ఢీ కొట్టాడని, సంఘటనా స్థలానికి వెళ్లి కొన ఊపిరితో ఉన్న లక్ష్మీనారాయణను జగ్గంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని ఎస్ఐ తెలిపారు. ఈ ఘటనపై మృతుడి భార్య గూనపల్లి అపర్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విద్యాసాగర్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టు మార్టం అనంతరం బంధువులకు అందజేశారు. మృతునికి వివాహమై 9 సంవత్సరాలు అయిందని, ఐదు సంవత్సరాల పాప ఉన్నట్లు తెలిపారు.

గుర్తు తెలీని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి మండలం బొర్రంపాలెం చెరువులో గుర్తుతెలిన వ్యక్తి మతదేహం లభ్యమయిందని స్థానిక ఎస్ఐ వై గణేష్ కుమార్ తెలిపారు సోమవారం సాయంత్రం సుమారు నాలుగు గంటల సమయంలో బొర్రంపాలెం గ్రామంలోని జాతీయ రహదారిపై పక్కన ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ సమీపంలోని "నండోడు "చెరువులోని గుంతలో సుమారు 35 నుండి 40 సంవత్సరాల వయసు గల వ్యక్తి మృతదేహం లభ్యమైంది. అతను ఒంటిపై ఏ విధమైన దుస్తులు లేవన్నారు. అతను గత కొన్ని రోజులుగా ఒంటిపై దుస్తులు లేకుండా మతిస్థిమితం లేకుండా చుట్టుపక్కల ప్రాంతాల్లో తిరుగుతున్నట్లుగా గ్రామస్తులు తెలిపారన్నారు. బొరంపాలెం విఆర్ఓ లాజరు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి.. మతదేహాన్ని రాజమండ్రి ప్రభుత్వాస్పత్రికి తరలించినట్టు ఎస్ఐ వై గణేష్ కుమార్ తెలిపారు. మృతుని వివరములు ఎవరికైనా తెలిస్తే గండేపల్లి పోలీస్‌స్టేషన్‌లో తెలియ పరచవలసిందిగా ఆయన కోరారు.

మహిళను బెదిరించి నగలు చోరీ

ప్రజాశక్తి - కాకినాడరూరల్

స్థానిక ఇంద్రపాలెంలో టీవీ చూస్తున్న మహిళను ఇద్దరు దొంగలు బెదిరించి దోచుకుపోయినట్టు ఇంద్రపాలెం ఎస్ఐ ఎం.నాగరాజు తెలిపారు. ఇంద్రపాలెం బ్రిడ్జి వద్ద వెదురుపల్లి శ్రీనువాసరావు గత కొంత కాలంగా ఒక ఇంట్లో కింది పోర్షన్‌లో కిరాణా దుకాణం నిర్వహిస్తూ, పైన నివాసం ఏర్పరచుకుని ఉంటున్నారు. సోమవారం ఉదయం ఆయన భార్య ఒంటరిగా టి.వి చూస్తున్న క్రమంలో ఇద్దరు దుండగులు బయట ఆరబెట్టిన దుస్తులను గుర్తు తెలియకుండా ముఖంపై కప్పుకుని చంపుతామని బెదిరించి లాకర్ తాళాలు తెరిచి సుమారు 15కాసుల బంగారం, వెండి నగలను దోచుకుపోయారు. ఈ మేరకు డాగ్ స్క్వాడ్‌ను రప్పించి ఎస్ఐ నాగరాజు దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.కాగా క్రైమ్ డిఎస్‌పి రాంబాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

21 కేజీల గంజాయి స్వాధీనం ఆరుగురు అరెస్టు

ప్రజాశక్తి-మండపేట

రాయవరం మండలంలోని లొల్ల శివారు ప్రాంతంలో 21 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్టు పోలీసులు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి రూరల్ సిఐ శివగణేష్ తెలిపిన వివరాల ప్రకారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలానికి చెందిన కాలపు విజయ్ కుమార్ 21 కేజీల గంజాయిని మండపేట పట్టణ, మండలంలోని ద్వారపూడికి చెందిన గంటా దుర్గా ప్రసాద్, మేకా శివ శ్యామ్ ప్రసాద్, జెర్రి రామచంద్ర శ్యామ్, చింతలపూడి చక్రధర్, కాకి పవన్ దుర్గా రాజులకు లొల్ల గ్రామ శివారు సీతంకోట శ్మశానం వద్ద అమ్ముతున్నాడు. పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు డిప్యూటీ తహసీల్దార్ విజయరేఖ సమక్షంలో రాయవరం ఎస్ఐ సురేష్, పోలీసు సిబ్బంది వారిని అదుపులోకి తీసుకున్నారు. గంజాయి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసారు.

వివాహిత ఆత్మహత్య కేసులో 10 ఏళ్ల జైలు

ప్రజాశక్తి-అమలాపురం

2018లో అమలాపురం పట్టణ పరిధిలో విద్యుత్ నగర్‌లో గహహింసకు పాల్పడి వివాహిత ఆత్మహత్యకు కారణమైన కేసులో నిందితులకు పదేళ్ల జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా విధిస్తూ రాజమండ్రి సెషన్స్ కోర్టు జడ్జి తీర్పు ఇచ్చారు. విద్యుత్ నగర్‌కు చెందిన రావూరి వెంకటేశ్వరరావు కుమార్తె అరుణాదేవిని ఫ్రెంచి యానాంకు చెందిన కామిశెట్టి వెంకట పెరుమాళ్లుకు 2018లో వివాహం చేశారు. అనంతరం పెరుమాళ్ల తల్లిదండ్రులు ఆడపడుచు కలిసి అదనపు కట్నం కోసం అరుణాదేవిని వేధించారు. దీంతో ఆమె తీవ్ర మానసిక వేదనకు గురై తల్లి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. అమలాపురం టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేశారు. నేరం రుజువైనందున కామిశెట్టి వెంకట పెరుమాళ్లు, తండ్రి కామిశెట్టి తిరుకోటేశ్వరరావు, తల్లి కామిశెట్టి చినఅమ్మాజీ, ఆడపడుచు నామాని త్రినాథేశ్వరికి 10 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.

వాలంటీర్ల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-గోపాలపురం

వాలంటీర్ల సేవలు అభినందనీయని సర్పంచ్ ముళ్ళపూడి వరలక్ష్మి, ఎంపిటిసి బచ్చు రమేష్ అన్నారు. సోమవారం మండలంలోని చెరుకుమిల్లిలో వారు మాట్లాడుతూ ఎడతెరపి లేని వర్షం పడుతున్నప్పటికీ ఒకటో తేదీన ఇవాల్సిన పింఛన్లు వర్షంలో వెళ్లి అబ్ధిదారులకు అందించడం పట్ల వాలంటీర్లను అభినందించారు.

యానాం వార్తలు



మేడే వేడుకల్లో పాల్గొన్న కార్మికులు

మే డే జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి - యానాం

స్థానిక గాయత్రి రైస్ మిల్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నాయకులు దాసరి రాజు చేతుల మేడే జెండాను ఆవిష్కరించారు. యానాం స్టీల్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జెండాను ఎగురవేసి అక్కడి నుండి ర్యాలీగా బయలుదేరి యానాం పాత బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సలాది నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిఐటియు జెండాను పెయ్యల వెంకటేశ్వరరావు ఎగరవేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి గుదే దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మాట్లాడారు.కార్మికులంతా మేడే స్పూర్తితో కార్మికుల హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దాసరి పూర్ణిమ రాజు,సబ్బతి రాంబాబు,కమిడి శ్రీను,ముగుండ శ్రీను,మాధవ స్వామి, అప్పారావు,వివిధ సంఘాల నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.



కాలనీ వాసితో మాట్లాడుతున్న ఆర్ఎఒ మునిస్వామి

చెరువులను తలపిస్తున్న యానాం రోడ్లు

సోమవారం ఉదయం కురిసిన భారీ వర్షానికి యానాంలో ప్రధాన రహదారులు, పలు కాలనీలు నీట మునిగి చెరువులను తలపించాయి. పిల్లారాయ వీధి, జిక్రియా నగర్,దోబీ స్ట్రీట్, కొత్తపేట,ఫెర్రీ రోడ్,సుబ్రహ్మణ్య భారతి వీధి రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు బాటసారులు ఇబ్బందులు పడ్డారు. ఈ మేరకు ఆర్ఎఒ మునుస్వామి, మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయల్ సంబంధిత అధికారులతో కలిసి నీట మునిగిన గ్రామాల్లో పర్యటించి ప్రజలకు సలహాలు సూచనలు చేశారు.

రోడ్లు, డ్రెయినేజీలు లేక ప్రజల ఇబ్బందులు

కనకాలపేట గ్రామం జమ్ము బాడవ, గాయత్రీ కాలనీలో రోడ్లు, డ్రెయినేజీలు లేక వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మహిళా సంఘం అధ్యక్షురాలు మాగాపు సుబ్బలక్ష్మి అన్నారు. ఈ మేరకు సోమవారం మహిళలు తమ సమస్యలను సుబ్బలక్ష్మి దష్టికి తీసుకెళ్లడంతో వర్షంలో వెళ్లి అక్కడ పరిస్థితిని స్వయంగా ఆవిడ పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ లేఅవుట్ వ్యాపారస్తులు, అధికారులు నిర్లక్ష్యం వల్లే ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే సంబంధిత అధికారులు స్పందించి రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించాలని డిమాండ్ చేశారు.



కాలనీవాసులతో మాట్లాడుతున్న మాగాపు సుబ్బలక్ష్మి



ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు తీసుకుని వస్తున్న మంత్రి కొట్టు సత్యనారాయణ



కళ్యాణవేదికపై స్వామి అమ్మవార్లకు కళ్యాణ జరిపిస్తున్న రుత్వికులు



సత్యదేవ చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి సత్యనారాయణ

కన్నుల పండువగా సత్యదేవుని కల్యాణం

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం రత్నగిరిపై వేంచేసియున్న శ్రీ వీర వేంకట సత్యన్నారాయణ స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవం సోమవారం రాత్రి 9:30 గంటల నుండి అంగరంగ వైభవంగా జరిగింది. స్మార్త ఆగమశాస్త్ర ప్రకారం నిర్వహించిన ఈ కళ్యాణాన్ని వీక్షించేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి యాత్రికులు తరలిరావడంతో రత్నగిరి జనసందోహమైంది. ఉదయం 8 గంటలకు అంకురార్పణ చేసి ధ్వజారోహణ గావించారు. రాత్రి 7 గంటలకు వధూవరులైన శ్రీసత్యదేవుని వెండి గరుడవాహనం పైన, అనంతలక్ష్మీ అమ్మ వారిని వెండి గజవాహనం పైన, పెండ్లిపెద్దలైన క్షేత్రపాలకులు సీతారాములను వెండిపల్లకి లోను గ్రామంలో ఊరేగించి కళ్యాణవేదిక వద్దకు తోడ్కొని వచ్చారు. కళ్యాణానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయశాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ, స్థానిక ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్‌లు రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించగా, దేవస్థానం ఇఒ చంద్రశేఖర్ ఆజాద్ దంపతులతో పాటు జిల్లా అధికారులు, పాలకమండలి సభ్యులు కళ్యాణ సామగ్రిని వేదికవద్దకు తీసుకువచ్చారు. రాత్రి గం. 9.30లకు సుగంధభరిత పుష్పాలతో, విద్యుద్దీప కాంతులతో మనోహరంగా అలంకరించిన ప్రత్యేక కళ్యాణవేదికపై స్వామి అమ్మ వార్ల కళ్యాణమహోత్సవానికి శ్రీకారం చుట్టారు.

విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం గావించి పాణిగ్రహసంకల్పం, కన్యావరణ కార్యక్రమాలను నిర్వహించి, సంప్రదాయబద్ధంగా మంగళవాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్చారణలతో రత్నగిరి ప్రతిధ్వనిస్తుండగా అర్చకులు స్వామి,అమ్మవార్ల శిరస్సులపై ఒకరికొకరు జీలకర్ర, బెల్లం ఉంచినట్లుగా చేసి సుముహూర్తంలో మంగళసూత్రధారణ, ముత్యాల తలంబ్రాలు, బ్రహ్మముడి, రక్షాబంధన కార్యక్రమాలను కళ్యాణ్ తంతు ప్రక్రియ పూర్తి చేశారు అనంతరం నూతన వధూవరుల పాణిగ్రహణంతో కళ్యాణతంతు వైభవంగా ముగిసింది. తదుపరి స్వామివారి ప్రసాదం, కళ్యాణ తలంబ్రాలను ప్రత్యేక కౌంటర్ల ద్వారా ఆలయ సిబ్బంది భక్తులకు వితరణ చేశారు. కళ్యాణాన్ని తిలకించడానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవస్థానం అధికారులు తగిన చర్యలు తీసుకోగా పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటుచేశారు.

సత్యదేవుని చరిత్ర పుస్తకం ఆవిష్కరణ

అన్నవరం సత్యనారాయణ స్వామి చరిత్రకు సంబంధించి బొమ్మలతో కూడిన పుస్తకాన్ని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆవిష్కరించారు. సత్యదేవుని కళ్యాణోత్సవానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆలయానికి వచ్చిన మంత్రికి దేవస్థానం ఇఒ ఎస్.ఆజాద్ ఆలయ మర్యాదలతో స్వాగతించారు. అనంతరం మంత్రి కొట్టు కుటుంబ సమేతంగా స్వామివారి దర్శించుకున్నారు. ఇఒ మంత్రికి స్వామివారి జ్ఞాపికను ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్రప్రసాద్, ఎసి రమేష్ బాబు, పాలక మండల సభ్యులు, పిఆర్ఒ కృష్ణారావు పాల్గొన్నారు.

ఒరిజినల్ దస్తావేజు పోయినది

తూ॥గో॥జిల్లా, కడియం మండలం, మురమండ గ్రామం వాస్తవ్యులు మొగలపు బ్రహ్మయ్య గారి కుమారుడు శ్రీనివాసు అలియాస్ శ్రీనివాసరావు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ తాలూకా ఆస్తికి అనగా మురమండ గ్రామం తాలూకా ఠి.స. నెం. 213/3 లోని వారి ఆస్తికి సంబంధించిన **దస్తావేజుకు లింక్ డాక్యుమెంటు నెం. 496/1975 Dt. 13-03-1975** ఒరిజినల్ పోయినదిగా తెలియజేయుచున్నారు.

కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిననూ, యితరత్రా ఆక్షేపణలు ఏమైనా వున్ననూ ఈ ప్రకటన తేదీ లగాయితూ వారం రోజులలోగా ఈ దిగువ తెలిపిన చిరునామాలో లిఖిత పూర్వకముగా తెలియపర్చవలెను.

ఎన్.బంగార్రాజు, అడ్వకేటు
ప్రశాంతి ఎన్‌క్లేవ్, 4వ ఫ్లోర్, టి2
వీవర్స్ కాలనీ, రాజమండ్రి
సెల్: 9490353705

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 67/2022

Between:
Jampana Archana, W/o. Venkata Subba Raju, 39 yrs, House Wife, 2-70, Near Vijaya Bank, High School Road, Muramalla (V), I.Polavaram (M), E.G.Dist., Mummidivaram J.C.J. ...*Plaintiff*

AND

Mavuleti Sitarama Prasada Raju, S/o. Venkata Narasa Raju, 53 yrs, Business, Flat No. 105, Vanka Suryanarayana Residency, Beside S.B.I., Divancheruvu Branch, Divancheruvu, Rajamahendravaram ...*Defendant*

పై నంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 08-5-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఎ.వి.సిహెచ్.ఎస్.ఎస్.మూర్తి
రాజమండ్రి అడ్వకేట్స్, కాకినాడ
01-5-2023 సెల్:8341865082

వర్షాలకు కూలిన పెంకుటిల్లు

విరిగిపడిన 11కెవి విద్యుత్ స్తంభం:తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సోమవారం ఉదయం 7 గంటలకు 52.88 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. భారీ వర్షాలు ఈదురుగాలుల కారణంగా సామర్లకోట పట్టణంలోని 31 వ వార్డులో 11 కెవి విద్యుత్ స్తంభం విరిగిపడిపోయింది. ప్రమాదాన్ని గమనించిన అవార్డుకు చెందిన వాలంటీర్ అమల విద్యుత్ అధికారులకు సమాచారం అందించడంతో వారు ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరాలను నిలిపివేశారు. మండలంలోని హుస్సేన్ పురం గ్రామంలో వర్షాల కారణంగా ఆదివారం రాత్రి ఒక పెంకుటిల్లు ఒకవైపు భాగమంతా కూలి పోయింది. ఆ ఇంటిలోకాపురం ఉంటున్న ఉగ్గిన వెంకటేశ్వరరావు, సిహెచ్ శ్రీను, సిహెచ్ వెంకన్నల కుటుంబాలు కట్టుబట్టలతో నిరాశ్రయు లయ్యారు. నిత్యవసర వస్తువులు, దుస్తులు సైతం కూలిన శిథిలాల కింద ఉండి పోవడంతో వారి కుటుంబాలతో రోడ్లు పడ్డారు. అయితే తాము ఇబ్బంది పడుతున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎవరూ కనీసం తొంగి చూడలేదని బాధిత కుటుంబీకులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని గంటలు తరబడి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. స్థానిక ఎఇ రమేష్ కుమార్ పర్యవేక్షణలో విద్యుత్తు లైనులను ట్రాన్స్‌కో సిబ్బంది పునరుద్ధ రిస్తున్నారు.



హుస్సేన్ పురంలో కూలిన పెంకుటిల్లు

In the Court of the IVth Additional Junior Civil Judge, Kakinada
O.S. No. 198/2022

Between:
Girijala Padmavathi and Others ...*Plaintiffs*

AND

Girijala Veeraraghavamma and Others ...*Defendants*

To:
4th Defendant:
Girijala Udayarani, D/o. (late) Girijala Satyanarayana, R/o. D.No. 1-1-69, Ramasai Street, Military Road, Kondayyapalem, Kakinada.

పై నెంబరు దావాలో 4వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 10-5-2023వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం)

వై.భాస్కరరావు
అడ్వకేట్, కాకినాడ

మహారాజశ్రీ 1వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు రాజమహేంద్రవరం
E.P.No.26/2023, O.S.No.1249/2005

Between:
1) Payasam Satyanarayana (Died)
2) Nukala Satya Rao (Died)
3) Payasam Sony Kumar
4) Payasam Amarnath
5) Nukala Nukalakshmi
6) Nukala Rama Srinivasa Rao
7) Nukala Uma Maheswara Rao
8) Jakkampudi Venkata Vimala Jyothi ...*D.H.R's*

AND

1) Talluri Rajeswari, W/o. Late Lakshmi Narasimha Rao, Hindu, aged 64 Years, resident at D.No. 4-1-30/2, Vidyanagara Colony, Bupayya Agraharam, Amalapuram.
2) Talluri Venkata Rao, S/o. Late Lakshmi Narasimha Rao, Hindu, aged 34 Years, resident at D.No. 4-1-30/2, Vidyanagara Colony, Bupayya Agraharam, Amalapuram.
3) Talluri Lakshmi Saraswathi, S/o. Late Lakshmi Narasimha Rao, Hindu, aged 32 Years, resident at D.No. 4-1-30/2, Vidyanagara Colony, Bupayya Agraharam, Amalapuram.
4) Talluri Mrudula, D/o. Late Lakshmi Narasimha Rao, Hindu, aged 29 Years, resident at D.No. 4-1-30/2, Vidyanagara Colony, Bupayya Agraharam, Amalapuram. ...*J.D.R's*

పై నెంబరు దావాలో 1,2,3,4 జె.డి.ఆర్స్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పు వేయుచున్నారు. కావున **ది.11-05-2023 సం॥రం తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను.** లేని ఎడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి, **మద్దూరి సాయిభాస్కర్ శంకర్**
01-5-23. అడ్వకేట్, రాజమండ్రి.

పారిశుధ్య కార్మికుల ఆరోగ్య భద్రతపై దృష్టి

- 15 రోజుల్లో కార్యాచరణ సిద్ధం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ప్రజారోగ్య పరిరక్షణ కోసం ఎంతో కష్టించి పనిచేసే పారిశుధ్య కార్మికుల ఆరోగ్య భద్రతకు కూడా ప్రాధాన్యతనివ్వాల్సిన అవసరం ఉందని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనం ఆర్.మహేష్‌కుమార్ అన్నారు. ఇందులో భాగంగా చెత్త సేకరణ, రోడ్లు, డ్రైనేజీలను శుభ్రం చేసే కార్మికులు విధి నిర్వహణలో ఎదుర్కొనే ఆరోగ్యసమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలు అనే అంశంపై 15 రోజుల్లో కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావుతో కలిసి ఈ అంశంపై కార్పొరేషన్ అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులతో కమిషనర్ సమావేశమయ్యారు. హానికర, ప్రమాదకర వ్యర్థాలు సేకరించే క్రమంలో ఎంతోమంది కార్మికులు కేన్సర్, చర్మ వ్యాధులతో పాటు అనేక ఇతర రోగాల బారిన పడుతున్నారన్నారు. వాటిని అదుపు చేసేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అధ్యయనం చేసేందుకు కమిటీ వేసేందుకు నిర్ణయించానన్నారు. ఎంహెచ్‌వో డాక్టర్ పృధ్వీచరణ్, డిఇ మాధవి, ప్రొఫెసర్ డాక్టర్ బి.దేవి మాధురి, సాక్ష్యం సంస్థ ప్రతినిధి డాక్టర్ వెంకటరాజుతో కమిటీని వేస్తున్నామన్నారు. 15 రోజుల్లో కమిటీ నివేదిక వచ్చాక అవసరమైన అవసరమైన కార్యాచరణను సిద్ధం చేస్తామన్నారు. అదనపు కమిషనర్ నాగనరసింహారావు మాట్లాడుతూ కాకినాడ నగరంలోని వివిధ ప్రాంతాల్లో రెగ్యులర్ ఔట్‌సోర్సింగ్‌లో 1200మంది కార్మికులు పని చేస్తున్నారన్నారు. వీరందరికీ ప్రస్తుతం మెడికల్ క్యాంపులు నిర్వహణతోపాటు తీసుకుంటున్న ఇతర చర్యలను వివరించారు. ఎంహెచ్‌వో డాక్టర్ పృధ్వీచరణ్, డిఈ మాధవి, ప్రొఫెసర్ డాక్టర్ బి. దేవిమాధురి, సాక్ష్యం సంస్థ ప్రతినిధి డాక్టర్ వెంకట రాజు, కార్మికుల తరుపున కిర్ల కృష్ణారావు, తోకల ప్రసాద్, బొబ్బిలి శ్రీనివాస్, సూపర్‌వైజర్ రాంబాబు పాల్గొన్నారు.

మేజర్ డ్రైన్ అవుట్ లెట్ పరిశీలన

కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల సోమవారం పారిశుధ్య పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. తొలుత ఏడో సర్కిల్లో పర్యటించిన ఆయన అక్కడి మస్తర్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కార్మికుల హాజరును పరిశీలించారు.. 24వ డివిజన్ రిక్షాలపేట ప్రాంతాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఆయన వెంట డాక్టర్ పథ్వి చరణ్, శానిటరీ సూపర్వైజర్ రాంబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



20 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు

విద్యార్థుల అపూర్వ కలయిక

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం రాయ భూపాలపట్నంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 2002-03 విద్యా సంవత్సరంలో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు 20 ఏళ్ల తర్వాత సోమవారం తాము చదివిన హైస్కూల్లో కలుసుకుని చిన్ననాటి ముచ్చట్లను నెమరు వేసుకున్నారు. నాడు విద్య నేర్పిన గురువులను సన్మానించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, సీతారాం,భారతి, రామారావు, రాజేశ్వరి, పూర్వ విద్యార్థులు పెనుమర్తి గంగాభవాని, నిమ్మలపూడి ఉషా మంగా, పుట్టా వెంకటలక్ష్మి, తిరుమల శెట్టి చంద్రకళ,సుహాసిని, శివకృష్ణ, నరేష్, సిద్దు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

నోటీసు
మహారాజశ్రీ 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కాకినాడ
ఐ.ఎ. నెం. 235/2022 ఇన్ ఒ.ఎస్. 818/2020

మధ్యన:
యర్రా బలరాం **-పిటీషనర్లు/వాది**
మరియు
కొల్లారి భాస్కరరాజు **-రెస్పాండెంట్స్/ప్రతివాది**

టు:
కొల్లారి భాస్కరరాజు, తండ్రి: (లేటు) జోగేశ్వరరావు, రైల్వే ఉద్యోగి, క్వార్టర్ నెం. 134, సామర్లకోట, కాకినాడ జిల్లా.

పై నెంబరు దావాలో పిటీషనర్/ వాది దావాను రెస్టోర్ చేయవలసినదిగా పై నెంబరు పిటీషను దాఖలు చేసివున్నారు. సదరు పిటీషనులో మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపిననూ పుచ్చుకొనక కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు పిటీషను **ది. 19-6-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** వాయిదా అయి వున్నది. కావున మీరు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని పై నెంబరు కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల పరోక్షమందు తీర్మానించబడును.

వి.వి.కేశవ రమణారావు, అడ్వకేట్
కాకినాడ వినుకొండవారి వీధి
తేది:27-4-2023 కాకినాడ-533001

గ్రామాభివృద్ధికి నిధుల కోసం వినతి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘ నిధులు మంజూరు కోరుతూ ఎపి సర్పంచుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తాడిపర్రు సర్పంచ్ కరుటూరి నరేంద్రబాబు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. రాజమహేంద్రవరంలో కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ మాధవీలతకు వినతిపత్రం అందజేసినట్టు నరేంద్రబాబు తెలిపారు. గ్రామాల్లో అభివద్ధి పనులు చేపట్టటానికి సంబంధించిన నిధులు వెంటనే విడుదల చేయాలని, సర్పంచులు నల్ల బ్యాడ్జీలు ధరించి కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపినట్టు చెప్పారు. కె.సావరం సర్పంచ్ నార్ని రామకృష్ణ పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న సర్పంచులు

ఒరిజినల్ సర్టిఫికెట్స్ పోయినవి

తాళ్ళరేవు మండలం, తాళ్ళరేవు - కేశవపురం గ్రామానికి చెందిన కడలి సత్యనారాయణ, S/o. కడలి భైరవమూర్తి, తాళ్ళరేవు నుండి కాకినాడ వెళ్తుండగా తన యొక్క Bag పోగొట్టుకొనియున్నాడు. దానిలో తన యొక్క **P.G - M.A (Political Science), T.C (Original)** సర్టిఫికెట్స్ ఉన్నాయి. కావున ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది అడ్రస్ నందు తెలియపర్చవలెను.

అడ్రస్: కడలి సత్యనారాయణ
S/o. భైరవమూర్తి, తాళ్ళరేవు - కేశవపురం
తాళ్ళరేవు మండలం, కాకినాడ జిల్లా
సెల్: 9676324099

ధాన్యం నూక శాతం పరిశీలన

ప్రజాశక్తి -గోకవరం

తహశీల్దార్ ఎ.శ్రీనివాస్, ఎంపిడిఒ కెవిఎస్ఎస్ఎస్.మూర్తి ధాన్యంలో నూక శాతం పరీక్ష చేసే మినీ మిల్లును సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మినీ మిల్లుపై ఒక టెక్నికల్ పర్సన్‌కు ట్రైనింగ్ ఇచ్చినట్టు తెలిపారు. మినీ మిల్లు ద్వారా ధాన్యంలో నూక శాతం ఎంత ఉందో తెలుసుకోవచ్చన్నారు. వ్యవసాయ శాఖ సిబ్బందికి టెక్నికల్ పర్సన్ ద్వారా ధాన్యంలో నూక శాతం ఎంత అన్నది మినీ మిల్లు ద్వారా పరీక్షించి చూపించినట్టు చెప్పారు. ఇఒ రాజేశ్వరి, విఎఎ విహెచ్ఎలు పాల్గొన్నారు

గుడ్డిగూడెంలో సిసి కెమెరాల ఏర్పాటు

ప్రజాశక్తి-గోపాలపురం

శాంతి భద్రతల పరిరక్షణ, నిఘా కోసం సిసి కెమేరాలు ఎంతో అవసరమని ఎస్ఐ కె.రామకృష్ణ అన్నారు. మండలంలోని గుడ్డిగూడెం సెంటర్‌లో గ్రామస్తుల సహకారంతో సిసి కెమేరాలు ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. అనేక కేసుల్లో ఆధారాలను కనుగొనేందుకు సిసి కెమేరాల ప్రాముఖ్యత ఎంతో కీలకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శంకర్ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, చింతలూరు
టెండరు నోటీసు

ఠి.క. నెం. /2023 తేది.01-05-2023

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు మండలంలోని చింతలూరు గ్రామపంచాయతీకి 2023-2024 సంవత్సరమునకు ఈ దిగువ షెడ్యూల్ దాఖలా సామాన్లు సప్లై చేయుటకు గాను టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 06-05-2023 సంవత్సరము తేదీన ఉదయము 12.00 గంటల వరకు చింతలూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతిని మరియొకరిచే గాని టెండర్లు తీసుకొనబడి సదరు సీల్డ్ టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 2.00 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షములో తెరవబడును. టెండరు ప్రక్రియకు సంబంధించి ఇతర విషయములు కొరకు గ్రామపంచాయితీ పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును. ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు.

వ.సం.	అయిటము వివరములు	టెండరు ధరావత్తు
1	2023-24 సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి కావలసిన (PH సామాగ్రి) ముగ్గు, బ్లీచింగ్, హైపోక్లోరైడ్ మొదలగు ప్రజారోగ్య సామాన్లు సప్లై చేయుట	రూ. 100/-
2	2023-24 సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి కావలసిన (PWS సామాగ్రి) చేతి పైపులు మరియు కుళాయి విడి భాగములు సప్లై చేయుట	రూ. 100/-
3	2023-24 సామాగ్రి సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీకి కావలసిన ఎలక్ట్రికల్ సామాగ్రి మరియు విడి భాగములు సప్లై చేయుట	రూ. 100/-
4	2023-24 సంవత్సరమునకు గాను నలుగురు స్వీపర్లు పోస్టులు, ట్యాంక్ వాచరు-1	రూ.100/-(ఒక్కొక్కరికి)

గమనిక: గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు చేయబడును.

శ్రీమతి మార్గాని కరుణ
సర్పంచ్, గ్రామపంచాయితీ, చింతలూరు

సం/- **చింతా వీరవెంకట రెడ్డి,** పంచాయితీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, చింతలూరు, ఆలమూరు మండలం

నోటీసు
మహారాజశ్రీ 3వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కాకినాడ
ఐ.ఎ. నెం. 26/2023 ఇన్ ఒ.ఎస్. 80/2014

మధ్యన:
1. కుమారి బత్తిన మంజుల
2. గమిని చినరాజు **-పిటీషనర్లు**

మరియు

1. బత్తిన కన్నబాబు అనే కన్నారావు (డైడు) & ఇతరులు 6గురు **-రెస్పాండెంట్స్**

టు:
ఆర్-7: కుమారి బత్తిన సుజాత, తండ్రి: (లేటు) కన్నారావు, డోర్ నెం. 51-4-20, జగన్నాథపురం, కాకినాడ - 533 002.

పై నెంబరు దావాలో పిటీషనర్లు ఐ.ఎ. నెం. 26/2013 (ప్లెయింట్ షెడ్యూలు ఎమెండ్ చేయవలసినదిగా) మరియు ఐ.ఎ. నెం. 27/2013 (కాకినాడ సబ్ రిజిష్ట్రారు వారికి ఎమెండ్‌మెంట్ తెలియజేయవలసినదిగా) 2 పిటీషన్లు దాఖలు చేసివున్నారు. సదరు పిటీషనులో మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపిననూ పుచ్చుకొనక కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు పిటీషను **ది. 12-05-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** వాయిదా అయివున్నది. కావున మీరు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని పై నెంబరు కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల పరోక్షమందు తీర్మానించబడును.

వి.వి.కేశవ రమణారావు, అడ్వకేట్
కాకినాడ వినుకొండవారి వీధి
తేది:27-4-2023 కాకినాడ-533001

మహారాజశ్రీ 1వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు రాజమహేంద్రవరం
E.A.No.9/2023, E.P.No.26/2023, O.S.No.1249/2005

Between:
1) Payasam Satyanarayana (Died)
2) Nukala Satya Rao (Died)
3) Payasam Sony Kumar
4) Payasam Amarnath
5) Nukala Nukalakshmi
6) Nukala Rama Srinivasa Rao
7) Nukala Uma Maheswara Rao
8) Jakkampudi Venkata Vimala Jyothi ...*Petitioners/ D.H.R's*

AND

1) Talluri Rajeswari, W/o. Late Lakshmi Narasimha Rao, Hindu, aged 64 Years, resident at D.No. 4-1-30/2, Vidyanagara Colony, Bupayya Agraharam, Amalapuram.
2) Talluri Venkata Rao, S/o. Late Lakshmi Narasimha Rao, Hindu, aged 34 Years, resident at D.No. 4-1-30/2, Vidyanagara Colony, Bupayya Agraharam, Amalapuram.
3) Talluri Lakshmi Saraswathi, S/o. Late Lakshmi Narasimha Rao, Hindu, aged 32 Years, resident at D.No. 4-1-30/2, Vidyanagara Colony, Bupayya Agraharam, Amalapuram.
4) Talluri Mrudula, D/o. Late Lakshmi Narasimha Rao, Hindu, aged 29 Years, resident at D.No. 4-1-30/2, Vidyanagara Colony, Bupayya Agraharam, Amalapuram. ...*Respondents /J.D.R's*

పై నెంబరు పిటీషనులో 1,2,3,4 రెస్పాండెంట్లు /జె.డి.ఆర్స్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పు వేయుచున్నారు. కావున **ది.11-05-2023 సం॥రం తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను.** లేని ఎడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి, **మద్దూరి సాయిభాస్కర్ శంకర్**
01-5-23. అడ్వకేట్, రాజమండ్రి.